విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 20, జూలై 2024

ఉపాధ్యాయ.. కమ్యూనిస్టు ఉద్యమ యోధుడు లక్ష్మన్న కన్నుమూత

▶ఎస్టీయూ రాష్ట్రస్థాయి నాయకుడిగా గుర్తింపు ▶సీపీఐ నిర్మాణంలో తనదైన ముద్ర ▶నేడు కుందుర్పిలో లక్ష్మన్న అంత్యక్రియలు

ప్రగాఢ సంతాపం తెలిపిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ భారత కమ్యూనిస్టుపార్టీ, దాని అనుబంధ సంస్థల నిర్మాణంలో తనదైన ముద్ర వేసుకున్న విశ్రాంత ఉపాధ్యాయుడు, సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నేత కామ్రేడ్ లక్ష్మన్న (93) కన్నుమూశారు. కొంత కాలంగా అనారోగ్యంతో తన స్వగ్రామం అనంతపురం జిల్లా కుందుర్పి మండల కేంద్రంలో ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్నారు. శుక్రవారం ఉదయం 11.10 గంటల సమయంలో కామ్రేడ్ లక్ష్మన్న తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. కామ్రేడ్ లక్ష్మన్న కు భార్య పార్వతమ్మ, కుమారుడు రాధాకృష్ణరాజు(టీచర్) కుమార్తెలు అరుణ, విజయలక్ష్మి, వాణిశ్రీ, శ్యామలకుమారి ఉన్నారు. వీరిలో ముగ్గురు ఉపాధ్యాయులు కాగా..ఒక కూతురు ఎంబిబిఎస్ డాక్టర్‌గా బెంగళూరు రామయ్య హాస్పిటల్‌లో పనిచేస్తున్నారు. లక్ష్మన్న అంత్యక్రియలు శనివారం ఉదయం కుందుర్పిమండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సంజీవప్ప తెలిపారు.

ఉపాధ్యాయ ఉద్యమంలో చురుకైన పాత్ర

కామ్రేడ్ లక్ష్మన్న ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ కమ్యూనిస్టు పార్టీ పట్లఆకర్షితులయ్యారు.పార్టీ అనుబంధసంస్థ అయిన ఎస్టీయూలో సభ్యత్వం తీసుకొని ఉపాధ్యాయ ఉద్యమంలో తనదైనపాత్ర పోషించారు. నియోజకవర్గంలో ఎంతో మంది ఉపాధ్యాయులను పార్టీ సానుభూతిపరులుగా తీర్చిదిద్దారు. ఉపాధ్యాయ ఉద్యమంతో పాటు భారత కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటూనిర్మాణాత్మకమైన సలహాలు, సూచనలు, ఆర్థిక, సహాయ సహకారాలు ఇచ్చేవారు. కామ్రేడ్ లక్ష్మన్న భార్య పార్వతమ్మ మహిళా సమాఖ్య నాయకురాలుగా పనిచేస్తూ నేటికీ ఉద్యమంలో పాల్గొంటున్నారు. వృత్తిరీత్యా అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్న లక్ష్మన్న తుదిశ్వాస వదిలేదాక కమ్యూనిస్టు పార్టీ జెండాను వదలకుండా కుటుంబం అంతా పనిచేస్తూనే ఉన్నారు.

రాజకీయంలో ప్రవేశించి

కామ్రేడ్ లక్ష్మన్న ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా రిటైర్డ్ అయిన తర్వాత కూడా రాజకీయాల్లో ప్రవేశించి సీపీఐ తరఫున కుందుర్పిలో ఎంపీటీసీగా గెలుపొందారు.మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూనే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పేదలకు అందివ్వడంలో తనవంతు పాత్ర పోషించారు.కామ్రేడ్ లక్ష్మన్న కూతురు అరుణను ఎంబీబీఎస్ చదడానికి సీపీఐ తరుపున రష్యాకి పంపించింది.సీపీఐ దాని అనుబంధ సంస్థలైన ఏఐఎస్ఎఫ్, యువజన సమాఖ్య, మహిళా సమాఖ్య, ప్రజానాట్య మండలి, వ్యవసాయ కార్మికసంఘం, రైతుసంఘం బలోపేతానికి సహాయ సహకారాలు అందిస్తూ సూచనలు చేస్తూ నియోజకవర్గంలో పెద్దన్న పాత్ర పోషించారు లక్ష్మన్న.

వలువురి సంతాపం: కామ్రేడ్ లక్ష్మన్న మృతి చెందాడని సమాచారం తెలిసిన వెంటనే పార్టీ నాయకులు కార్యకర్తలు కుందుర్పిలోని ఆయన స్వగృహానికి వెళ్లి భౌతిక కాయానికి నివాళి అర్పించారు.కుటుంబ సభ్యులను ఓదార్చారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్, సీపీఐ సీనియర్ నాయకులు ఎంవి రమణ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులులాయర్ సంజీవప్ప, నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, సహాయ కార్యదర్శులు వై.గోపాల్, మహాదేవప్ప, పార్టీ నాయకులు మహాదేవ్, పి.గిరిజ, రాందాసు, నరసింహులు, తిరుపాల్, మురళి, నాగరాజు, ఆంజనేయులు, ఓంకార్ తదితరులు సంతాపం తెలిపారు.

టీచర్ లక్ష్మన్న మరణంపట్ల ప్రగాఢ సంతాపం
సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

విశాలాంధ్ర-అనంతపురం: అనంతపురం జిల్లా సీపీఐ సీనియర్ నాయకులు, ఎస్టీయూ నాయకులు వి.లక్ష్మన్న మరణంపట్ల సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ మేరకు కె రామకృష్ణ శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ, అనంతపురం జిల్లా సీనియర్ నాయకులుగా, స్టేట్ టీచర్స్ యూనియన్ నాయకులుగా టీచర్ లక్ష్మన్న తాను నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేశారన్నారు. నీతి, నిజాయితీలకు నిలువుటద్దంగా, నిబద్ధతకు మారుపేరుగా ఆయన నిలిచారన్నారు.కుందుర్పి మండల కేంద్రంలో సీపీఐ ఉన్నతికి ఎంతో కృషి చేశారన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు లక్ష్మన్న మరణంపట్ల సీపీఐ రాష్ట్ర సమితి తరఫున ప్రగాఢ సంతాపాన్ని, ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

పొరపాటుకు చింతిస్తున్నాం

విశాలాంధ్ర-అనంతపురం: ఇటీవల జరిగిన స్వాతంత్ర్య సమరయోధులు, భారత కమ్యూనిస్టు పార్టీ, సీపీఐ వ్యవస్థాపకులలో ఒకరైన వి.కె. ఆదినారాయణరెడ్డి 27వ వర్ధంతి సందర్భంగా ఫ్లెక్సీలో జరిగిన పొరపాటుకు చింతిస్తున్నామని సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ శుక్రవారం ఒకప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ ఈ అంశం పైన సమీక్ష చేసుకొని భవిష్యత్తులో తప్పులు జరగకుండా జాగ్రత్త పడతామని, వి.కె. శ్రేయోభిలాషులకు, ఆయనను గౌరవించే వారికి, గురువుగా భావించే వారికి, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులకు, ఆయన సమకాలీకులకు, కుటుంబ సభ్యులకు, హృదయపూర్వకంగా క్షమాపణ కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పెద్దయ్య నిపరామర్శిస్తున్న సీపీఐ..జిల్లా కార్యదర్శి జాఫర్

విశాలాంధ్ర-శింగనమల: అనంతపురంలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోవెన్నెముక సర్జరీ చేయించుకుని చికిత్స పొందుతున్న సీపీఐ పుట్లూరు మండల కార్యదర్శి, జిల్లా కార్య వర్గ సభ్యుడు కామ్రేడ్ పెద్దయ్యని శుక్రవారం రాత్రి సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్, సి లింగమయ్య, బి కేశవరెడ్డి, సి.నాగప్పలు అనంతలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి వెళ్లి కామ్రేడ్ పెద్దయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకొని పరామర్శించారు. కామ్రేడ్ పెద్దయ్య ఆరోగ్య వంతంగా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశం వాయిదా

విశాలాంధ్ర-అనంతపురం: ఈనెల 21, 22 తేదీల్లో జరగనున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశం, జనరల్ బాడీ సమావేశాన్ని ఈనెల 29న వి.కె. మెమోరియల్ హాల్లో నిర్వహిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జనరల్ బాడీ సమావేశం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. మధ్యాహ్నం భోజనం అనం తరం జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశాలకు సభ్యులు, సానుభూతిపరులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ట్యాంకులలోకి తాగునీటిని పంపింగ్ చేయాలి-ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గం లోని ఎస్ ఎస్ ట్యాంకుల్లోకి తాగునీటి పంపింగ్ ను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ను ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఫోన్లో కలెక్టర్ తో మాట్లాడారు. ఉరవకొండ ప్రాంతంలోని ఎస్ ఎస్ ట్యాంకులు గత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్ల పూర్తిగా ఎండిపోయాయని, దీంతో తాగునీటి విషయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని కలెక్టర్ కు గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఈసారి తుంగభద్ర జలాశయానికి శుభప్రదంగా నీటి నిల్వ ఆశించిన స్థాయిలో రావడంతో హెచ్ ఎల్ సి కి తుంగభద్ర జలాలు విడుదలవుతున్న వేళ నియోజకవర్గంలోని నింబగల్లు, విడపనకల్లు, గడేకల్, కొనకొండ్ల గ్రామాల వద్ద ఉన్న ఎస్ ఎస్ ట్యాంకులను తుంగభద్ర జలాలతో నింపే ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన చేపట్టేలా ఆర్డబ్ల్యూఎస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ ఆ ప్రక్రియను కలెక్టర్ స్వయంగా పర్యవేక్షించాలని సూచించారు. ఓవైపు ట్యాంకులను నింపుతూనే, మరోవైపు నేరుగా ఫిల్టర్ బెడ్ లకు నీటిని పంపింగు చేసే ప్రత్యామ్నాయ అవకాశాలను వేగవంతంగా చేపట్టాలని మంత్రి ఆయనకు తెలిపారు. దీంతో వాటిపై ఆధారపడిన గ్రామాలకు వెంటనే తాగునీరు సరఫరా కావడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రజలు తాగునీటి విషయంలో ఇన్నాళ్లు పడిన ఇబ్బందులను పూర్తిగా తీర్చే చర్యలను వేగవంతం చేయాలని చెప్పారు. ఆ దిశగా ఆర్డబ్ల్యూఎస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి, ఆ నీటి పంపింగ్ తాను స్వయంగా పర్యవేక్షిస్తానని కలెక్టర్ మంత్రికి తెలిపారు.

ఓబులాపురం మైనింగ్‌లో చోరీ జరిగిందనేది ఆ వాస్తవం

విశాలాంధ్ర-రాయదుర్గం: నియోజకవర్గంలోని ఓబులాపురంలోని ఓఎంసీ మైనింగ్‌లో ఇనుపఖనిజం చోరీ జరిగినట్లు కొని పత్రికలు,టీవీఛానల్లో తనపై రోజు అసత్య కథనాలు ప్రసారం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే కాపు రాంచంద్రారెడ్డి మండిపడ్డారు. శుక్రవారం రాయదుర్గంలోని తన స్వగృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 ఏళ్ల క్రితం ఓఎంసీ మైనింగ్‌లో అక్రమాలు జరిగాయని, సిబిఐ కేసు నమోదు చేసింది. నాడు సీబీఐ ఇనుప ఖనిజాన్ని సీజ్ చేసిందా..? ఒక్క వేల సీజ్ చెసింటే అ ఇనుప ఖనిజం ఎక్కడ పెట్టారో, ఎన్ని టన్నులు పెట్టారో, ఇప్పుడు అది అక్కడ ఉందా.. లేదా, నిజంగా దొంగతనం జరిగిందా ఒక్కవేల జరిగి ఉంటే ఎవరు దొంగతనం చేశారు. స్థానికంగా ఉన్నా ఉక్కు పరిశ్రమలకు ఏమైనా అమ్మిన్నారా తదితర వంటి మరి ఎన్నో విషయాలను దర్యాప్తు చేసి నిజాలను నిగ్గుతేల్చి ప్రజలకు తెలియజేయాలని కోరుతూ సిబిఐ డైరెక్టర్ కు లేఖ రాసినట్టు తెలిపారు. సిబిఐని మ్యానేజ్ చేసి స్థానికంగా ఉన్న స్టీల్ ఫ్యాక్టరీలకు అమ్ముకున్నట్లు కథనాలు చూసి షాక్ గురయ్యానని, అక్కడ ఎలాంటి చోరీ జరగకపోయినా ఏదో జరిగిపోయిందంటూ అసత్య కథనాలు రాసారని, పలు టీవీ ఛానల్, మరియు పత్రికలపైన ఫైర్ అయ్యారు. ఒకవేళ అక్రమాలు జరిగి ఉంటే తప్పకుండా చర్యలు తీసుకోవాలని సిబిఐ కు రాసిన లేఖలో డిమాండ్ చేశారు. ఇందులో సిబిఐని మేనేజ్ చేశారని, సిబిఐని అవమానపరిచే విధంగా కథనాలు ప్రసారం చేసిన వారిపై కూడా సిబిఐ చర్యలు తీసుకోవాలని కోరారు. నేనేమైనా తప్పులు చేసి ఉంటే ఏ శిక్షకైనా సిద్ధమన్నారు. ఒకే అబద్దాన్ని వందసార్లు చెప్పి నిజం అనుకునే విధంగా ఆసత్య కథనాలు ప్రసారం చేస్తున్నాయి, ఇప్పుడున్న నాయకులు ఈ విదంగా ప్రచారం చేసి అక్కడున్న ఇనుపముడి ఖనిజాన్ని తరలించాలని, కుట్ర పన్నడానికి చూస్తున్నారని, తనకు పక్క సమాచారం ఉందన్నారు. ఈ విషయం సీఎం దృష్టికి కూడ తీసుకెళ్తానన్నారు.సమావేశంలో మహేష్, ఉమేష్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

పెట్టుబడి సాయం రూ. 20 వేలు ఇవ్వాలి

విశాలాంధ్ర-రాప్తాడు: ఎన్నికల హామీల్లో భాగంగా చంద్రబాబు రైతులకు ఇస్తామన్న పెట్టుబడి సాయం రూ.20వేలు జమ చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై శుక్రవారం రాప్తాడు గ్రామ సచివాలయం పంచాయతీ కార్యదర్శి వి.రమణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ 2023 ఖరీఫ్, రబీ ఇన్సూరెన్స్ ప్రకటించడంతోపాటు కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పనులు కల్పించాలన్నారు. గత ఖరీఫ్, రబీ సీజన్లలో తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని.. సకాలంలో వర్షాలురాక సాగుచేసిన వేరుసెనగ పంటలకు పూర్తిగా నష్టం జరిగిందని.. పెట్టిన పెట్టుబడులు కూడా రాకపోవడం వల్ల చేసిన అప్పులు ఎలా కట్టాలో తెలియక దిక్కుతోచని పరిస్థితిలో రైతులు ఉన్నారన్నారు. నాడు ఖరీఫ్ లో 28 మండలాలను, రబీలో 14 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించిన కరువు నివారణకు ప్రత్యేకంగా నిధులు కేటాయించలేదన్నారు. తక్షణం ప్రత్యేక నిధులు కేటాయించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు బి.చంద్రశేఖర్‌రెడ్డి, రైతులు నాగేంద్ర, రాంభూపాల్‌రెడ్డి ముత్యాలు, మోకే అరుణ్, రవి, గోపాల్ రెడ్డి, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోపాటు ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

విశాలాంధ్ర-ఉరవకొండ : సీజనల్ వ్యాధులపై విద్యా ర్థులు పూర్తిస్థాయిలో అవ గాహన కలిగి ఉండాలని వజ్రకరూరు పిహెచ్సి వైద్యాధికారి తేజస్వి అన్నారు.మండలంలోని కమలపాడు ప్రాథమికపాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో శుక్రవారం సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన శిబిరం నిర్వ హించారు. సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యంపై కూడా ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని అన్నారు.చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా ఇతర కీటక జనిత వ్యాధులు నియంత్రణ తదితర విష యాలపై విద్యార్థులకు వివరించారు. పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించారు. అతిసార కారణమైన కలుషిత నీరు ఆహారం గురించి చేతుల శుభ్రతపై అవగాహన కల్పించారు. ఓఆర్ఎస్ ద్రావణం జింక్‌మాత్రలు వాడాలన్నారు. చికెన్‌గున్యా, డెంగ్యూ, మలేరియా, పైలేరియా ఇతర కీటక జనిత వ్యాధులు నియంత్రణ తదితర విషయాలపై చర్చించారు. విషజ్వరాలు ప్రబలకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 104 సిబ్బంది రాము, నటరాజ్ గౌడ్, ఏఎన్ఎం ఉషమౌనిక, ఎంఎల్‌హెచ్ పి సుధామదారి, లక్ష్మి కాంతమ్మ ఆశా కార్యకర్తలు గౌతమి, మంగమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్

విశాలాంధ్ర-అనంతపురం: ఆర్‌డబ్ల్యూఎస్ పరిధిలోని శ్రీరామరెడ్డి తాగునీటి పథకం, సత్యసాయిబోర్డు, ఎన్ఎస్ఆర్డిడబ్ల్యుపిల పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అనంత నగరపాలకసంస్థ కమిషనర్ మేఘ స్వరూప్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఆర్డబ్ల్యూఎస్ పరిధిలోని శ్రీరామరెడ్డి తాగునీటి పథకం, సత్యసాయి బోర్డు, ఎన్ఎస్ ఆర్డిడబ్ల్యుపి పథకాల పరిధిలో నెలకొన్న సమస్యలపై ఆర్డబ్ల్యూఎస్ డిఈలు, ఏఈలు, ఓఅండ్ఎం కాంట్రాక్టర్లతో నగర పాలక సంస్థ కమిషనర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కమిషన్ మాట్లాడుతూ శ్రీరామరెడ్డి తాగునీటి పథకం, సత్యసాయి బోర్డు, ఎన్ఎస్ఆర్డిడబ్ల్యుపి పథకాల పరిధిలో తాగునీటి సరఫరా ఆగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఆయా పథకాల కింద ఉన్న వర్కర్స్ యూనియన్ లతో కూర్చొని వారి సమస్యలపై మాట్లాడాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈకి సూచించారు. ఆయా పథకాల పరిధిలో పనిచేస్తున్న వర్కర్లకు సంబంధించి జీతాలు, తదితర సమస్యల విషయమై పరిష్కారానికి ఎలాంటి చర్యలు చేపట్టాలో ఆలోచించాలన్నారు. కాంట్రాక్టర్లు తెలియజేసిన పెండింగ్ బిల్లులు, అన్ని సమస్యల విషయమై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాన్ భాష, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో లలితా బాయి, ఆర్డబ్ల్యూఎస్ డిఈలు, ఏఈలు, ఓఅండ్ఎం కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

రాష్ట్ర వైజ్ఞానిక శిక్షణా తరగతులు జయప్రదం చేయండి -ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: జిల్లా వ్యాప్తంగా నగరపాలక సంస్థలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరిం చాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి డిమాండ్ చేశారు.ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూ నియన్(ఏఐటీయూసీ) అనంత జిల్లా సమితి సమావేశం చిరంజీవి అధ్యక్షతన నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో శుక్రవారం జరిగింది. ఈనెల 24,25 తేదీల్లో మదనపల్లి హార్సిలీ హిల్స్‌లో జరిగే ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని అందుకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈసందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కార దిశగా కార్మిక సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరపాలని రాజారెడ్డి కోరారు. గత సమ్మెలో డిమాండ్ చేసిన సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదన్నారు. స్థానిక మున్సిపాలిటీల్లో ఇపిఎఫ్, ఇఎస్ఐ సమస్యలు ఎక్కువయ్యాయని అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. గత ప్రభుత్వం ఇంజనీరింగ్ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచలేదని ఈ ప్రభుత్వమైనా పారిశుద్ధ్య కార్మికులతో పాటు ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాలు పెమచాలన్నారు.ఇంజనీరింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని రాజారెడ్డి డిమాండు చేశారు. పర్మినెంట్ కార్మికులకు సరెండర్ లీవ్స్ ఎన్ క్యాష్ మెంట్,బకాయి ఉన్న డిఏ లు వెంటనే ఇవ్వాలన్నారు,మున్సిపల్ స్కూల్స్ లో పనిచేస్తున్న స్వీపర్లు,వాచ్మెన్లకు వేతనాలు పెంచాలనే అనేక సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యచరణ నిర్ణయించ దానికి ఈ నెల 24,25 తేదీలల్లో మదనపల్లి హార్సిలీహిల్స్ లో జరుగు మున్సిపల్ కార్మికుల వైజ్ఞానిక శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్‌గౌడ్, ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వేణు, కొండయ్య, నాగేంద్రబాబు,నాగరాజు,కుళ్ళాయి రెడ్డి,తిరుమలయ్య, శివకృష్ణ, ఎర్రప్ప, ప్రసాద్, రామాంజి, దేవమ్మ, వాసు, రామాంజనమ్మలు పాల్గొన్నారు.

మద్యం సేవించి.. పాఠశాల బస్సు నడిపిన ఎస్ఆర్కె పాఠశాల డ్రైవర్ పై చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-జెఎన్టీయుఏ: మద్యం సేవించి.. స్కూల్ బస్సు నడిపిన ఎస్ ఆర్కె పాఠశాల పై చర్యలు చేపట్టాలి శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏడి నాగరాజు కిఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాప్తాడు మండలం ఎర్రగుంటపల్లి ఎస్ఆర్కె పాఠశాల బస్సు డ్రైవరు మద్యం సేవించి బస్సు నడుపుతూ పాఠశాల బస్సును చెట్టుకు ఢీకొని పల్టీ కొట్టడం జరిగిందన్నారు. బస్సులో 57 మంది విద్యార్థులు ఉండడంతో ఎవరికి ఏమి కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. విద్యార్థుల ప్రాణాలు అంటే లెక్క లేదా అని పాఠశాల యాజమాన్యం పై మండిపడ్డారు. బస్సులో కెపాసిటీ 40 మంది విద్యార్థులు ఉంటే ఆ బస్సులో 67 మంది విద్యార్థులను ఎక్కించుకున్నారని తెలిపారు.. కేవలం ఎస్ ఆర్ కే పాఠశాలనే కాకుండా జిల్లాలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు నడుపుతున్న బస్సులలో చాలావరకు అవి కండిషన్లో లేక పాతబడిన బస్సులు నడుపుతున్నారని. పాత బస్సులు కండిషన్ లేని బస్సులు నడపడం వలన ప్రమాదవశాత్తు ఏమైనా జరిగితే విద్యార్థుల ప్రాణాలు గాలిలో తేలినట్టే అని తెలిపారు.. విద్యా సంవత్సరం ప్రారంభం సమయంలోనే ప్రతి స్కూల్ కి సం.. బస్సులు ఆర్టీవో ఆఫీస్ కి వెళ్లి చెకింగ్ చేసుకుంటారు కానీ అక్కడ ప్రతి బస్సులు చెక్ చేయకుండా తూతూ మంత్రంగా చెక్ చేసి రికమండేషన్ ల ద్వారా వదిలివేయడంతో చాలా విద్యాసంస్థల యాజమాన్యులు పాత బస్సులు కండిషన్ ఏంటంటే బస్సులు నడుపుతున్నారు. భవిష్యత్తులో కండిషన్ లేకుండా నడుపుతున్న బస్సులలో బ్రేకులు పడకనో లేదంటే సరిగలేక ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి జిల్లాలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో నడుపుతున్న బస్సులను కండిషన్లో ఉన్నాయా లేక పాత బస్సుల అన్నీ కూడా ఆర్టీవో అధికారులతో విచారణ చేయాలని తెలిపారు అదే విధంగా నిన్నటి రోజున మద్యం సేవించి బస్సును నడిపి చాలామంది విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడిన ఎస్ఆర్కే పాఠశాల యాజమాన్యం పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు మంజునాథ్ ఉమా మహేష్ జిల్లా ఉపాధ్యక్షురాలు సాయి స్వరూప నాయకులు రాధా జ్యోతి పవన్ తారక్ పాల్గొన్నారు.

భారీ వర్షాల నేపథ్యంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలి-జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్

విశాలాంధ్ర-అనంతపురం: భారీ వర్షాల నేపథ్యంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనం నుంచి వరదలు మరియు భారీ వర్షాల విపత్తు నిర్వహణపై ఆయా శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, మండల అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో జిల్లాలో భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో ఆయా శాఖల అధికారులు తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండి అందరూ ఉద్యోగులు అందుబాటులో ఉండే విధంగా చూడాలని జిల్లా అధికారులను ఆదేశించారు. భారీవర్షాల కారణంగా రెవెన్యూ శాఖ డివిజన్, మండల, గ్రామస్థాయి అధికారులందరినీ అప్రమత్తంగా ఉం డేలా శిధిలావస్థలో ఉన్న భవనాలు, పాఠశాలలు గుర్తించి, ఆ ప్రదేశం లో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే ఎత్తైన ప్రదేశాలను సురక్షితమైన ప్రదేశాలను ముందుగానే గుర్తించి వారిని గురించి విధంగా ముందు జాగ్రత్త ఏర్పాట్లను చేసుకోవాలని తెలిపారు. గ్రామ పరిధిలో ఉన్న వాగులు, వంకలు ప్రవాహతీవ్రతను ముందుగానే గుర్తించి ఎలాంటి సమస్యలు రాకుండా ముందుజాగ్రత్త చర్యలుగా వీఆర్వో, వీఆర్ఏ ఇతర మండల పంచాయతీ శాఖలఅధికారుల పరిధిలో దండోరా రూపంలో ఎప్పటికప్పుడు ప్రజల్ని అప్రమత్తం చేసే విధంగా చూడాలన్నారు. ప్రతిరోజు వర్షపాత నమోదును ఎప్పటికప్పుడు మండల జిల్లా స్థాయిలో తెలిసే విధంగా చూడాలని సంబంధిత శాఖను ఆదేశించారు. భారీవర్షం కారణంగా పశువులు, గొర్రెలు, మేకలు వాగులు వంకలు దాటే సమయంలో పైనుండి వరద నీరుని ప్రవహించే ప్రదేశాలలో వెళ్లకుండా పశువుల కాపర్లు చూసే విధంగా వారికి అవగాహన కల్పించేలా గ్రామస్థాయి వ్యవసాయ అధికారులు పనిచేయాలన్నారు. కోతకు వచ్చిన పంటలను వాయిదా వేసుకునేలా, పండించిన ధాన్యాన్ని భద్రపరిచే విధంగా రైతులకు మండల, జిల్లాస్థాయిలో ఉన్నటువంటి అధికారులు అవగాహన కల్పించి ఎలాంటి పంట నష్టం జరగకుండా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులను సూచించారు. కుంటలు, చెరువులు 80 శాతం నిండిన చెరువులను గుర్తించి ఇరిగేషన్ శాఖ వారు పర్యవేక్షణ గుర్తించి జిల్లా స్థాయి అధికారులకు సమాచారాన్ని చేరవేయాలని, అలాగే ఆ చెరువులకు గండి ప్రదేశాలను గుర్తించి, ఇసుక బస్తాలను ముందు జాగ్రత్తగా చర్యల ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. అన్ని రిజర్వాయర్ లలో నీటి నిల్వలపై నిత్యం పర్యవేక్షణ చేయాలన్నారు. ఆరోగ్యశాఖ వారిని జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉండేలా చూడాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వాటిని అరికట్టుటకు తగు జాగ్రత్తలు తీసుకొని మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, పంచాయితీ శాఖ ఇతర శాఖల వారితో సమన్వయం చేసుకొని అందరికీ అందుబాటులో ఉండే విధంగా ప్రజలను అప్రమత్తం చేస్తూ, వారికి కావలసిన మందులు ఉండేలా చూడాలన్నారు. పాఠశాలలలో, పాత భవనాలను గుర్తించి పిల్లలకు సురక్షితంగా ఉండేలా చూడాలన్నారు. జిల్లాలో విద్యుత్ సరఫరా సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే దాని పరిష్కరించే విధంగా చూడాలన్నారు. మండల, గ్రామ పరిధిలోని లోతట్టు ప్రాంతాలను, వాగులు, వంకలు సమస్యాత్మకమైన ప్రదేశాలను గుర్తించే విధంగా మండల గ్రామస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు నివేదికలను సంబంధిత పై అధికారులకు చేయాలన్నారు. మండల స్థాయిలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితులకు అనుగుణంగా కావలసిన ఏర్పాట్లను, కావలసిన పరికరాలను, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని పోలీసు, అగ్నిమాపక అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, సెబ్ అడిషినల్ ఎస్పీ రామకృష్ణ, ఆర్డీఎంఏ పివిఎస్ఎన్.మూర్తి, డిపిఓ ప్రభాకర్ రావు, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, డిటిసి వీర్రాజు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాన్ భాష, కలెక్టరేట్ ఏవో అంజన్ బాబు, పశుసంవర్ధక శాఖ జెడి సుబ్రహ్మణ్యం, హార్టికల్చర్ డిడి ఫిరోజ్ ఖాన్, జెడ్పి డిప్యూటీ సిఈఓ లలితా బాయి, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, డిపిఎం ఆనంద్, పబ్లిక్ హెల్త్ ఈఈ సతీష్ చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లాలో రానున్న రోజుల్లో భారీ వర్షాలు పడే ఆవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విపత్తు నిర్వహణ సంస్థ తెలియజేసిందని, కావున ప్రజలందరూ నీటి ప్రవాహముల దగ్గరగా ఉన్నపుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో అనంతపురం కలెక్టరేట్ లో జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాకమాండ్ కంట్రోల్ రూమ్ నెంబర్లు 85002 92992, 08554-220009ను ఏర్పాటు చేశామన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వర్షాల వేళ ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో పిడుగుపాటుకు ఆవకాశం ఉంటుందని, కావున చెట్లు కింద, చెట్ల సమీపములో, టవర్స్ దగ్గర ఉండరాదన్నారు. ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో ఎలక్ట్రికల్,ఎలెక్ట్రానిక్ వస్తువులు, మొబైల్ ఫోన్ ఉపయోగించరాదని, విద్యుత్‌తీగలకు, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

భారీవర్షాలపై సమీక్షించిన అధికారులు

విశాలాంధ్ర-శింగనమల: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో ఈనెల 21 నుండి భారీ వర్షాలు, వరదలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శుక్రవారం మండలస్థాయి, గ్రామస్థాయి, అధికారులతో తహసిల్దార్ శోభన్ బాబు సమీక్ష నిర్వహించారు. తహసిల్దార్ శోభన్‌బాబు మాట్లాడుతూ ఎవరికి ఎలాంటి అపాయం వచ్చినా గ్రామ స్థాయి అధికారుల నుండి మండలస్థాయి అధికారుల వరకు అప్రమత్తంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు, అప్రమత్తం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి, గ్రామస్థాయి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తూ... ఖర్చు తగ్గించడమే తమ లక్ష్యం

విశాలాంధ్ర-తాడిపత్రి: మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తూ మున్సిపాలిటీకి అయ్యే ఖర్చులను తగ్గించడమే తమలక్ష్యమని మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు.స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్ర వారం మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం, ఎక్స్ ఆఫీషియో సభ్యులుగా ఎమ్మెల్యే జెసి.అస్మిత్‌రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. మొదటగా మున్సిపల్ చైర్మన్ ఎమ్మెల్యే చేత ఎక్స్ అఫీషియో సభ్యుడుగా ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మున్సిపాలిటీ అభివృద్ధికి, ఖర్చులకు సంబంధించిన 27 అంశాలతో కూడిన మున్సిపాలిటీ అజెండాను కౌన్సిల్ ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జేసి మాట్లాడుతూ పట్టణంలోని మున్సిపాలిటీకి సంబంధించిన ఖాళీ స్థలంలో మున్సిపల్ షాపులు నిర్మిస్తామన్నారు. దీంతో ఆషాపుల బాడుగలు మునిసిపాలిటీ ఆదాయానికి దోహదపడతాయన్నారు. అలాగే పట్టణ ప్రజలకు త్రాగు నీరు పంపిణీ చేయడానికి, విద్యుత్ దీపాలు వెలిగించడానికి విద్యుత్ చార్జీలు ఎక్కువవుతున్నాయి. వీటి ఖర్చులు తగ్గించడానికి సోలార్ సిస్టం ఏర్పాటు చేసి విద్యుత్ చార్జీల ఖర్చును తగ్గిస్తామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎక్స్ అఫీషియో సభ్యునిగా ఎన్నుకున్నందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. తన వంతు కృషిగా తాడిపత్రి పట్టణానికి త్రాగునీటి సమస్యను, భూగర్భ డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయిస్తానన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 20, జూలై 2024

ఏఎన్ఎం హెల్త్ సెక్రటరీల సమస్యలు పరిష్కరించండి-ఏఐటీయూసీ

విశాలాంధ్ర-పుట్టపర్తి: గ్రామ వార్డు సచివాలయంలో పనిచేస్తున్న ఏఎన్ఎం హెల్త్ సెక్రటరీల సమస్యల వెంటనే పరిష్కరించాలని ఏఎన్ఎం అసోసియేషన్ రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ పరిమళ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పరిమళ మాట్లాడుతూ ఏఎన్ఎం హెల్త్ సెక్రటరీలు మూడేళ్ల సర్వీస్ పూర్తిచేసే డిపార్ట్మెంట్ పరీక్ష పాసైన వారందరికీ గ్రేట్ కి మార్చాలన్నారు. సచివాలయంలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు దాదాపు 40 రకాల ఆన్లైన్ యాప్‌లు డేటా ఎంటర్ చేయడం జరుగుతుందని దీంతో విధులు నిర్వహించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామన్నారు. డేటా ఎంట్రీ చేయడానికి వస్తుందని అన్ని రకాల ఆరోగ్య సేవలు అందించినప్పటికీ యాప్ల నిర్వహణలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామవార్డు సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బందితోపాటు మాకు కూడా అన్ని సెలవులు వర్తింపజేయాలని, ఏడాదికి 20 సెలవు దినాలుండగా హెల్త్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న ఏఎన్ఎంలకు మాత్రం 35 సెలవు దినాలు ఉన్నాయన్నారు. బయోమెట్రిక్ అటెండెన్స్ మినహాయింపు, వారంలో నాలుగు రోజులు వ్యాక్సిన్ తీసుకోవడానికి రిటర్న్ ఇవ్వడానికి, సమావేశాలు ఆరోగ్య కేంద్రాలకు అనేకమార్లు తిరగాల్సి ఉందని.. బయోమెట్రిక్ ఒక్కచోటే పెడితే బాగుంటుందన్నారు. పనిచేయడం ఒకచోట బయోమెట్రిక్ మరోచోట వేయడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, ఏఎన్ఎంలు రామాంజనమ్మ, అమృత, జ్యోతి, సుభాషిని, మంజుల, అనుపమ, అనురాధ, అఖిల, రుక్మిణి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

నాడు-నేడుకు నోచుకోని ప్రాథమిక పాఠశాలలు

శిథిలావస్థకు చేరుకున్న వేల్పుమడుగు, ముచ్చురామి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు

సమస్యను వెంటనే పరిష్కరించాలని విద్యాధికారులను ఆదేశించిన మంత్రి వై.సత్యకుమార్‌యాదవ్

విశాలాంధ్ర-ధర్మవరం: నియోజకవర్గ పరిధిలోని బత్తలపల్లి మండలం వేల్పుమడుగు, ధర్మవరం మండలం ముచ్చురామి గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు శిథిలావస్థలో ఉన్నాయి. మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ కార్యాలయ సిబ్బంది శుక్రవారం ఈ పాఠశాలలను పరిశీలించగా అక్కడ నెలకొన్న సమస్యలు వెలుగులోకి వచ్చాయి. ఈ పాఠశాలలు గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నాడు-నేడు పథకం పరిధిలోకి చేర్చకపోవడంతో పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని ప్రమాదకరంగా మారాయి. బత్తలపల్లి మండలం వేల్పుమడుగు గ్రామంలోని పాఠశాల పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. వర్షాకాలంలో తరగతి గదిలోకి నీరు కారుతుండటంతో అక్కడి ఉపాధ్యాయులు సొంతనిధులతో టార్పాలిన్‌ను కప్పి తాత్కాలికంగా నీరు కారకుండా చూస్తున్నారు. అలాగే ఆపాఠశాలలోనే పక్కనే పూర్తిగా శిథిలావస్థలో ఉన్నటువంటి గదిని నామమాత్రమైన మార్పులు.. చేర్పులు చేసి వదిలేశారు. ఆ పాఠశాలకు చుట్టూ ప్రహరి కూడా సరిగ్గా లేకపోవడంతో పాఠశాలలోకి పశువులు వస్తూ విద్యార్థులకు ఇబ్బంది కలిగిస్తున్నాయి. ధర్మవరం మండలం ముచ్చురామి గ్రామంలో ఉన్నటువంటి పాఠశాల కూడా పూర్తిగా శిథిలావస్థకు చేరుకుని ఉంది. ఈ తరగతి గదులు ఏ క్షణాన కూలిపోతా యోనని విద్యార్థులు భయాందోళనలలో ఉన్నారు.

ఈవిషయాన్ని భారతీయ జనతా పార్టీ కార్యాలయ సిబ్బంది మంత్రి వై.సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సంబంధిత విద్యాధికారులతో మాట్లాడి పాఠశాల గదులకు సంబంధించిన సమస్యను పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు.

మోటార్ వాహన చట్టాలపై అవగాహన తప్పనిసరి

విశాలాంధ్ర-ధర్మవరం: మోటార్ వాహన చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన చేసుకోవాలని లాయర్ బాలసుందరి, హెడ్ కానిస్టేబుల్ పవన్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు పేర్కొన్నారు. ఈసందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మోటార్‌వాహన చట్టాలపై కోర్టు, పోలీస్ శాఖ ఆదేశాల మేరకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం బాలసుందరి, సురేష్‌బాబు, హెడ్‌కానిస్టేబుల్ పవన్‌కుమార్, ఎలక్ట్రానిక్ హెడ్ కళ్యాణి, రాజేష్, ప్రదీప్‌లు మోటార్ వాహన చట్టాలపై అవగాహన, వివరాలు, జరిమానాలు, మోటార్ వాహన చట్టాలు ఉపయోగించుకునే విధానాన్ని వారు వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ వాడాలని, నాలుగు చక్ర వాహనదారులు వారు తప్పక సీటు బెల్టు ధరించాలని, చట్టాలను అతిక్రమిస్తే శిక్షలు భారీగా ఉంటాయని తెలిపారు. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలను ఇవ్వరాదని, అలా ఇస్తే అది చట్టరీత్యా నేరం కావడంతో పాటు, వారు డ్రైవింగ్ చేసేటప్పుడు ప్రమాదాలు జరగడంతో పాటు ప్రాణాలు కూడా కోల్పోతారని తెలిపారు. నేటి వాహన చట్టంలో జరిమానాలు అత్యధిక మొత్తంలో ఉన్నాయని వాటి వివరాలను తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థులతో పాటు ఆధ్యాపకులు కూడా పాల్గొన్నారు.

దివ్యాంగులకు ప్రతిఒక్కరూ చేయూతనివ్వాలి..ఆర్డీవో

విశాలాంధ్ర-ధర్మవరం: దివ్యాంగులకు ప్రతి ఒక్కరూ చేయూత నివ్వాలని ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా స్థానిక ఎల్సీకేపురంలోని భవిత సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ముత్యాలమ్మ దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ నాయని గారి నర్సింహారెడ్డి, కార్యదర్శి మురళీమోహన్‌రెడ్డిలు భవిత పాఠశాలలోని దివ్యాంగులకు విద్యా సామాగ్రిని ఉచితంగా ఆర్డీవో చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ దివ్యాంగుల విద్యార్థులకు ముత్యాలమ్మ దేవాలయం కమిటీ ఇలాంటి సేవలు చేయడం నిజంగా గర్వించ దగ్గ విషయమన్నారు. ఈ సేవలు దైవ సేవతో సమానమన్నారు. ప్రతిమనిషి నేటి సమాజంలో పోటాపోటీగా ఏదోక ఉద్యోగం చేసుకుంటూ జీవిస్తున్నారని, అలాంటి వారు కూడా దివ్యాంగులకు ఏదోక రూపేనా సహాయ కార్యక్రమాలు అందించినప్పుడే మానవతా విలువలకు గుర్తింపు ఉంటుందని తెలిపారు. అనంతరం భవిత పాఠశాల ఉపా ధ్యాయులు సరస్వతి, మల్లికార్జున, ట్రస్ట్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, హరి, బాలకృష్ణ, నాగేంద్ర, మురళి, షఫీలు పాల్గొన్నారు.

తూముకుంటలో ఉచిత ముద్దు చర్మ వ్యాధికి టీకాలు

విశాలాంధ్ర-హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని తూముకుంట పరిసర గ్రామాల పాడి రైతుల పశువులకు ఉచితంగా ముద్దచర్మ వ్యాధి టీకాల కార్యాక్రమం శుక్రవారం నిర్వహించారు. పెద్దసంఖ్యలో రైతులు, తమ పశువులు తీసుకువచ్చి వ్యాధి నివారణ టీకాలు వేయించుకోని, ప్రభుత్వ పశు సంవర్తకశాఖ రైతు సేవా కేంద్రాల ఉచిత సేవలను కొనియాడారు. ముందు జాగ్రత్త చర్యగా సుమారు 250 పాడి పశువులకు టీకాలు వేయించుకొని, అధిక జ్వరాలు, నీరసించిపోవడం, పాలదిగుబడి తగ్గడం, దూడల మరణాలు, ఎద్దుల్లో పని సామర్థ్యం తగ్గిపోవడం, నోటి నుండి చోంగ మొదలగు వ్యాధిలక్షణాల నుండి తమపశువులు కాపాడుకోవాలని కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కేంచరాయప్ప గ్రామ పాడి రైతులకు సూచించారు. పశు సంవర్తక సహాయకులు పఠాన్ ఇమ్రాన్ ఖాన్ తోపాటు సచివాలయ సిబ్బంది పాల్గొని సేవలందించారు.

విద్యుత్ కార్యాలయం వద్ద మహిళలు ధర్నా

విశాలాంధ్ర-కొత్తచెరువు: స్థానిక బీసీ కాలనీలో ట్రాన్స్ఫారంలో ఏర్పాటు చేయకపోవడంతో హై వోల్టేజ్‌తో ఇళ్లలోనే టీవీలు ఫ్రిజ్లు మరియు ఇతర ఎలక్ట్రికల్ సామాన్లుపూర్తిగా కాలిపోయాయని పలు మార్లు విద్యుత్అధికారులకు చెప్పిన పట్టించుకోలేదని ఆ కాలనీ మహిళలు తెలిపారు. శుక్రవారం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద వారు ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాలనీ కంతా ఒకే ట్రాన్స్ఫారం ఉన్నందున ఓవర్ లోడ్ కారణముతో పలుమార్లు ఈ విధంగా కాలిపోతున్నాయన్నారు. తక్షణమే కాలనీకి మరొక ట్రాన్స్ఫారం కేటాయించాలని వారు కోరారు. అనంతరం లైన్‌మెన్‌కి వినతపత్రం అందజేశారు. లైన్‌మెన్ యుగంధర్ మాట్లాడుతూ కొత్తచెరువు మేజర్ పంచాయతీలో 20 ట్రాన్స్ఫారాలు ఉండాల్సి ఉండగా ఇక్కడ 12 ట్రాన్స్ఫారాలు మాత్రమే ఉన్నాయన్నారు. ఇంకా 8 ట్రాన్స్ఫారాలు ఏర్పాటు చేయాలన్నారు.

హౌసింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండలోని రహదారులు భవనాల అతిథిగృహం నందు శనివారం గృహ నిర్మాణశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన బీసీసంక్షేమశాఖ మంత్రి సవిత నియోజకవర్గంలో గత ఐదేళ్లుగా హౌసింగ్ డిపార్ట్‌మెంట్‌లో జరిగిన కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి మంచి పేరు తేవాలన్నారు. ఇళ్ళ విషయంలో అవినీతికి పాల్పడిన ఎవరిని ఉపేక్షించబోమని, అర్హులైన ప్రతిపేదవాడికి ఇల్లు నిర్మించి ఇవ్వాలనీ ఇల్లులేని పేదవారు ఎవరు ఉండకూడదని మంత్రి సవిత తెలిపారు. మండలాల వారిగా ఎన్ని ఇండ్లు మంజూరైనాయి ఎన్ని పూర్తి అయినాయి, ఎన్ని లింటెల్ స్టేజ్‌లో ఉన్నాయి, ఎన్ని పునాదిస్థాయిలో ఎన్ని ఇండ్లు ఇంకా ప్రారంభించలేదు, మండలాల వారిగా లిస్ట్ తయారు చేయాలని, అధికారులకు మంత్రి ఆదేశించారు. హౌసింగ్ పిడి, డీఈ 5 మండలాల ఏఈలు పాల్గొన్నారు.

వైభవ్ సిల్క్ షోరూం ప్రారంభం



విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువు లోనే ధర్మవరం రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేసిన వైభవ్ సిల్క్ షోరూమ్‌ను శుక్రవారం ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి ప్రారంభించారు. కొత్తచెరువు, పుట్టపర్తి, బుక్కపట్నం మండలంలోని ప్రజలకు ఈసిల్క్ షోరూమ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇందులో 50 శాతం తగ్గింపు ధరకు ఈ వస్త్రాలు అమ్మకాలు నిర్వహిస్తున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వి ని చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ వాణి, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, మాజీ జడ్పిటిసి లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచు మాణిక్యం బాబా, టీడీపీ నాయకులు లక్ష్మీనారాయణ, శివప్రసాద్, నాగేంద్ర, రమేష్, రవి, కేశప్ప, తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియల కోసం ఆర్థికసాయం



విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండనియోజకవర్గం గోరంట్ల మండలం మందలపల్లి గ్రామానికి చెందిన కిషోర్ శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాద అవ్వగా అక్కడికక్కడే చనిపోయాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పెనుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తీసుకురాగా అక్కడికి వెళ్లి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులు అధైర్య పడకండి అండగా ఉంటామని మంత్రి భర్త వెంకటేశ్వర రావు భరోసా ఇచ్చారు. అనంతరం అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం అందజేశారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు హరీష్ స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర-కదిరి: కదిరి రూరల్ పరిధిలోని ఎరుకలవాండ్లపల్లి సమీపంలోని హరీష్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి 46వజూనియర్ హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ యం.యస్. కిరణ్ తెలిపారు. పదో తరగతి చదువుతున్న ఎం.చరణ్ కుమార్ రెడ్డి, 9వ తరగతి వై.సింధు, జాహ్నవి, దేవిక, షాలిని, 8వ తరగతి కె.శైలజలు జిల్లా జట్టుకు ఎంపికైనట్లు ఆయన వివరించారు. ఎంపికైన క్రీడాకారులు ఆగష్టు 16, 17వ తేదీల్లో కదిరిలోని ఎస్‌టిఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగే జూనియర్ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసన్న కుమార్, ఖాదర్ వలీలను ప్రిన్సిపాల్ అభినందించారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించడం సంతోషదాయకంగా ఉందని, క్రీడాకారులు భవిష్యత్తులో ఇంకా పై స్థాయికి వెళ్లాలని ప్రిన్సిపాల్ ఆకాంక్షించారు.

హాస్టల్ విద్యార్థుల బకాయిలు విడుదల చేయాలి-ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-పుట్టపర్తి: హాస్టల్ విద్యార్థులకు పెండింగ్లో ఉన్న మెస్ ఛార్జీలు, కాస్మోటిక్ చార్జీలు వెంటనే చెల్లించాలని జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 20 నుంచి 30 వరకు ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడానికి హాస్టల్లో సందర్శనకు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకుల హాస్టల్ల సమస్యల పరిష్కారం కొరకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జులై 20వ తేదీ నుంచి 30వ తేదీ వరకు రాష్ట్రంలోని 26 జిల్లాలలో హాస్టల్లో విద్యార్థుల దగ్గర నుండి సమస్యలను సేకరించి వాటి పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్లో మూతపడ్డాయని ,మూతబడిన హాస్టల్లో వెంటనే తెరవాలని డిమాండ్ చేశారు. చాలా వరకు హాస్టల్లో శిథిలా వ్యవస్థలోకి చేరాయని వాటి మరమ్మతులు చేసి పూర్తిగా పాడుబడిన హాస్టళ్లకు నూతన భవనాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రభుత్వ హాస్టల్లో చదువుతున్నటువంటి విద్యార్థులకు మెస్,కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పరిధిలోని పాఠశాలలో సీట్ల సంఖ్యను పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రభుత్వ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు ట్రంకు పెట్టెలు ఇవ్వాలని అదేవిధంగా చాలా హాస్టల్లో విద్యార్థులకు కనీసం స్నానపు గదులు, మరుగుదొడ్లు లేకుండా ఉన్నాయన్నారు. గత ప్రభుత్వంలో నాడు నేడు కింద ప్రభుత్వ హాస్టల్లో ప్రహరీ గోడలు మరమ్మతుల కోసం పనులు ప్రారంభించినప్పటికీ అవి పూర్తి కాకుండా మధ్యలోనే వదిలివేశారని తక్షణమే ఆపనులు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్టల్లో మెస్ చార్జీలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందక ప్రభుత్వ హాస్టల్లో ఉంటున్న వార్డెన్లు చాలా ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందాలంటే మెస్ బిల్లులు మంజూరు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న మెస్ బిల్లులు కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్టల్లో సమస్యలపై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీ నుంచి 30వ తేదీ వరకు సందర్శించిన అనంతరం ఆగస్టు 6వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ నాయకులు సాయి గౌతమ్, దేవరాజు, ప్రసాద్, మధన్, అభినష్, చరణ్ పాల్గొన్నారు.

డీఎస్సీ కోచింగ్ సెంటర్ ఏర్పాటుపై అధికారులతో మంత్రి సమీక్ష

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నియోజకవర్గం నందు త్వరలో నిరుద్యోగ యువతీ.. యువకుల కోసం డీఎస్సీ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళిశాఖ మంత్రి సవిత శుక్రవారం రహదారులు భవనాలు అతిథి గృహంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమీక్ష సమావేశానికి బీసీ సంక్షేమ జిల్లా అధికారి నిర్మల జ్యోతి, మరియు సహాయ బీసీ సంక్షేమ శాఖ అధికారి గంగాధర్ మరియు ఇతర అధికారుల పాల్గొని మంత్రితో చర్చించారు, పెనుకొండ నియోజకవర్గం నందు 200 మందికి డీఎస్సీ కోచింగ్ ఇవ్వాలని ఉద్దేశంతో బిల్డింగు ఏర్పాటు విషయము మరియు టైమింగ్, తగిన వసతులు ఏర్పాటు గురించి అధికారులతో చర్చించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డీఎస్సీ కోచింగ్ తీసుకునే నిరుద్యోగ అభ్యర్థులు టెట్ లో అర్హత సాధించి ఉండాలని అలాగే కోచింగ్ తీసుకునే వారికి స్టడీ మెటీరియల్ మరియు స్టైఫండ్ కూడా ఇవ్వదలుచుకుందామని వారికి అన్ని వసతులులతో కూడిన కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయడానికి అధికారుల సిద్ధంగా ఉండాలని నిరుద్యోగ యువతీ యువకులకు కోచింగ్ ఇవ్వడానికి టీచింగ్ ఫ్యాకల్టీ తయారు చేయాలని అన్ని ప్రణాళికలు సిద్ధం చేసుకుని త్వరలో కోచింగ్ సెంటర్ ప్రారంభించ డానికి అధికారుల సిద్ధంగా ఉండాలని మంత్రి సూచించారు.

మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయండి

విశాలాంధ్ర-రొళ్ల: గ్రామాల్లో మహిళలు ఆర్థికంగా అభివృద్ధికి తోడ్పాటు అందించి కృషి చేయాలని డి.ఆర్.డి.ఏ ఐకెపి పీడీ నరసయ్య పేర్కొన్నారు. శుక్ర వారం స్థానిక శ్రీశక్తి భవనంలో అన్ని మండలాల ఏపీఎంలు సీసీలు మడకశిర ఏరియా క్లస్టర్ ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 15 లోపు ప్రతి సీసీలు కనీసం ముగ్గురు సంఘాలలోని సభ్యులను ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలుగా గుర్తించాలని తెలిపారు అలాగే ప్రాజెక్ట్ కార్యక్రమాల ప్రగతిలో భాగంగా లోకోస్,పొటెన్షియల్ లక్‌పతి దీదీ, స్త్రీనిది, ఉన్నతి బ్యాంక్ లింకేజ్, హెచ్.డి, సంస్థాగత నిర్మాణం,అంతర్గత/బహిర్గత ఆడిట్,రైతు ఉత్పత్తిదారుల సంఘం కార్యక్రమాల్లో వెనుకబడిన సిబ్బందితో రివ్యూ నిర్వహించారు. టైమ్‌లైన్‌కు అనుగుణంగా పనితీరు మెరుగుపరచుకోవాలని ప్రాజెక్ట్ డైరెక్టర్,డి.పి.యంలు సబ్జెక్ట్ యాంకర్ పర్సన్లు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కె.రామిరెడ్డి, డి.పి.యం ఫైనాన్స్,పి.రామమోహన్ డి.పి.యం. యల్.హెచ్ సువర్ణ ఏ.పి.యం.యల్.సి పద్మావతి, ఏ.పి.యం. బి.యల్ యస్.లలిత,ఏ.పి.యం ఉన్నతి పి.లలిత,ఏ.పి.యం జండర్, వేణుగోపాల్, ఏ.జి.యం-స్త్రీనిధి నరేష్, స్త్రీనిధి మేనేజర్ యస్.ఆర్.నాగరాజు ఏరియా కో-ఆర్డినేటర్ యల్.సి-సి.సిలు,రొళ్ళ మండలసమాఖ్య ప్రతినిధులు,ఐదు మండలాల ఏ.పి.యంలు,సి.సిలు అకౌంటెంట్లు మంజుల తదితరులు హాజరయ్యారు.

ఎస్పీని కలసిన ఎమ్మెల్యే..మాజీ మంత్రి

విశాలాంధ్ర-పుట్టపర్తి: జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వి.రత్నను కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర,మాజీమంత్రిరఘునాథ్ రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీకి వారు శుభాకాంక్షలు తెలిపి, పుష్పగుచ్ఛం అందించి దృశ్యాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ తదితర అంశాలపై చర్చించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన ఎమ్మెల్యే సింధూరకు ఎస్పీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా అడిషనల్ ఎస్పి విష్ణువర్ధన్, పుట్టపర్తి ఎమ్మెల్యే కార్యా లయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

మృతుని కుటుంబానికి మాజీ ఎంపీ నిమ్మల ఆర్థికసాయం

విశాలాంధ్ర-గోరంట్ల: మండలంలోని మందలపల్లి కి చెందిన నేసే కిషోర్‌కుమార్ గురువారం రాత్రి పాలసముద్రం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడు. అయితే బాధితుని కుటుంబానికి మాజీ ఎంపీ టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నిమ్మల కృష్ణప్ప మందలపల్లికి చేరుకొని, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతునికి నివాళులర్పించి ఆర్థిక సాయం అందించారు. అనంతరం కుటుంబ సభ్యులకు అధైర్య పడకండి అం దగా ఉంటామని, ధైర్యం చెప్పారు.మాజీ ఎంపీ నిమ్మలతో పాటు గోరంట్ల మాజీ జడ్పిటిసి గోపాల్‌రెడ్డి, మాజీ మండల కన్వీనర్ సుబ్రహ్మణ్యం, గోరంట్ల పట్టణ మాజీ సర్పంచ్ నిమ్మల చంద్రశేఖర్, గోరంట్ల పట్టణ కన్వీనర్ కక్కల రఘునాథరెడ్డి, కన్నా రెడ్డి, వెంకట శివ, నరసింహులు మందలపల్లి మాజీ స్టోర్ డీలర్ శంకర, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలకు సేవలు చేయడమే లయన్స్ క్లబ్ లక్ష్యం..మాజీ లయన్స్ క్లబ్ గవర్నర్ సి.రమేష్‌నాథ్‌రెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రజలకు సేవ చేయడమే లయన్స్ క్లబ్ యొక్క ముఖ్య లక్ష్యం అని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ సి.రమేష్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా వారు ధర్మవరంలోని ఎర్రగుంట్ల లోని లయన్స్ కంటి ఆసుపత్రి కార్యాలయంలో ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. అనంతరం నూతన కార్యవర్గం కమిటీకి వారు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం లయన్స్ క్లబ్ లో క్యాడర్ వైజ్‌గా ఉన్నవారికి చేయవలసిన పనులు, లక్ష్యాలు, తదితర వాటిని వారు వివరించారు. నూతన కమిటీ వారిచే ప్రమాణ స్వీకారోత్సవాలను కూడా గవర్నర్ రమేష్ నాథ్ రెడ్డి చేయించారు. గూడూరు మోహన్‌దాస్ అధ్యక్షులు, సభ నిర్వహణ పిట్ట వెంకటస్వామి ఆధ్వర్యంలో జరిగాయి. వారు మాట్లాడుతూ ఇప్పటి వరకు ధర్మవరం లోని లయన్స్ క్లబ్ రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంచి గుర్తింపు పొందిందని, ఆ గుర్తింపును మరింత విస్తరింప చేసే బాధ్యత నూతన కార్యవర్గ కమిటీపై ఆధారపడి ఉందన్నారు. లయన్స్ క్లబ్ ఉచిత కంటి ఆపరేషన్ల శిబిరాలతో పాటు, వివిధ సేవా కార్యక్రమాలను కూడా చేయడం జరుగుతుందని వారు తెలిపారు. లయన్స్ కంటి ఆసుపత్రిలో షెడ్యూల్ తేదీల వారిగా సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ లయన్స్ క్లబ్ ను వ్యవస్థాపకులు పిట్టా వెంకటస్వామి ఎంతో శ్రద్ధతో, అకుంఠిత దీక్షతో, పట్టువదలని విక్రమార్కుడిలా నూతన కమిటీలను ఏర్పాటు చేస్తూ, ఆ కమిటీల ద్వారా ప్రజలకు వివిధ సేవలు చేస్తూ, క్లబ్బులో చేరిన వారందరికీ మంచి గుర్తింపు తెచ్చేలా అహర్నిశలు కృషి చేస్తూ, క్లబ్బుకు ఆదర్శమూర్తి కావడం జరిగిందని తెలుపుతూ, వారిని ప్రత్యేకంగా అభినందించారు. నూతన కార్యవర్గ కమిటీలో అధ్యక్షులుగా వేణుగోపాలాచార్యులు కార్యదర్శిగా రమేష్‌బాబు, కోశాధికారిగా నాగేంద్ర, మెంబర్షిప్ చైర్మన్గా వెంకటేష్ కుమార్, క్లబ్బు అడ్మిన్ స్టేటస్‌గా జి. రాధాకృష్ణలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పళ్లెం వేణుగోపాల్, మేటికల కుల్లయప్ప, గోసే రాధాకృష్ణ, ఉట్టి శివప్రసాద్, సాగా సురేష్, ముక్తాపురం కృష్ణ, గూడూరు రాజగోపాల్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో చేనేత కార్మికుడు ఆత్మహత్య

విశాలాంధ్ర-ధర్మవరం: స్థానిక శివానగర్ శంకరాపురముకు చెందిన చేనేత కార్మికుడు నీరు గుట్ట నారాయణస్వామి (42) అప్పులబాధతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కొన్నేళ్లుగా చేనేతను నమ్ముకొని తనకుటుంబాన్ని పోషించుకునే వాడు. కరోనా సమయం నుంచి నేటి వరకు నేసిన చీరలకు గిట్టుబాటు కాకపోవడంతో, తెలిసిన చోట, తెలియని చోట కుటుంబ పోషణ, పిల్లల చదువు కోసం రూ. 8 లక్షలు దాకా అప్పులు చేశాడు. చేనేత పని మగ్గం నేసినా కూడా రేషాలు, వార్పులు, జరీ, ధరలు పెరిగి, గిట్టుబాటు గాక ధర్మవరంలో మగ్గాలు సరిగా నేయక, సంసారం పోషణ, పిల్లల చదువులు, అధిక అప్పులు.. ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో అప్పులబాధతో మనోవేదనకు గురి కావడం జరిగిందని తెలిపారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని మృతి చెందడం జరిగిందని తెలిపారు. కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చిన తర్వాత ఇంటి యజమాని ఉరి వేసుకోవడం జరిగిన ఘటన వారిని ఎంతో బాధించిందని తెలిపారు. మృతునికి భార్య లక్ష్మీదేవితో పాటుగా కుమారుడు, కూతురులున్నారు. పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని స్థానికులు, బంధుమిత్రులు తెలుపుతున్నారు.

ఉచిత ఉజ్వల పథకం సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం: కేంద్ర ప్రభుత్వం చే ప్రకటించబడిన ఉచిత ఉజ్వల గ్యాస్ పథకముకు అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని లక్ష్మీ ఎంటర్ప్రైజెస్ హెచ్.పీ గ్యాస్ డీలర్ గోవిందు చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత ఉజ్వల పథకం యొక్క వివరాలను కోర్ట్ రోడ్ హెచ్పీ గ్యాస్ కార్యాలయంలో తెలుసుకొనే అవకాశం ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన నియమ నిబంధనల ప్రకారం ఉచిత ఉజ్వల పథకం వర్తింపజేయడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు నేరుగా మాలక్ష్మీ ఎంటర్ప్రైజెస్‌గ్యాస్ కార్యాలయం లేదా 97429 93339, 95506 92545కు గాని సంప్రదించవచ్చన్నారు. ఈ అవకాశాన్ని అర్హత గల వారందరికీ కూడా కేంద్ర ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం వర్తింపజేయడం జరుగుతుందని తెలిపారు.

ఈకేవైసీ నమోదు చేసుకోండి: పట్టణములోని హెచ్.పీ గ్యాస్ కనెక్షన్ ఉన్న వారందరూ కూడా ఈకేవైసీ తప్పక నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కచ్చితంగా గ్యాస్ వినియోగదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

మృతిడి కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం: అనంతపురం పట్టణంలోని వినాయక నగర్‌కు చెందిన రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. రజిని హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్, రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో మట్టి ఖర్చుల నిమిత్తం రూ.6 వేల ఆర్థికసాయం ప్రస్తుత వారు అందించారు. తదుపరి నిత్యవసర సరుకులను మృతుని తల్లి శ్రీలత కుటుంబ సభ్యులకు రూ.7 వేలు విలువచేసే సరుకులను అందజేశారు. ప్రస్తుతం మృతి చెందిన తల్లి ఒంటరి మహిళ కావడంతో నెలకు సరిపడా సరుకులు అందించినట్లు ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు చంద్రశేఖర్, సదానంద, కుమార్, నజీర్ పాల్గొన్నారు.

కళాశాల నిధులు దారి మళ్లింపుపై విచారణ చేపట్టాలి



విశాలాంధ్ర-కదిరి: ఎస్ టిఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో జరిగిన నిధుల అక్రమ దారిమళ్లింపుపై విచారణ చేపట్టాలని విద్యార్థి సంఘ నాయకులు కోరారు. శుక్రవారం విద్యార్థి సంఘ నాయక లు నరసింహ, ఉపేంద్ర, అరుణ్ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గత ఐదు సంవత్సరాలుగా ఎంత నిధులు వచ్చిన ఏటువంటి మరమత్తులు, అభివృద్ధి పనులు చేయకుండా ప్రిన్సిపాల్ కళాశాల అభివృద్ధి గాలికి వదిలేశారని మండిపడ్డారు. గత ఐదుసంవత్సరాలుగా ఎన్ని నిధులు వచ్చినాయని వివరణ కోరితే విద్యార్థి నాయకులపై అక్రమ కేసులు పెడతామని బెదిరించడం దారుణమన్నారు. కళాశాలకు నిధులు లేవని తెలిపి ఇటీవల 15 ఏసీలు ఎందుకు తెచ్చారని, కళాశాలకు ప్రభుత్వ నిర్ణయించిన రంగులు కాకుండా ఎందుకు సొంతంగా వేరే రంగులు వేయించారని నిలదీశారు. ఇప్పటికైనా విచారణ జరిపి ఎస్ టి ఎస్ ఎన్ ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోవిద్యార్థి సంఘ నాయకులు పృధ్వీరాజ్, అవినాష్, జన, భార్గవ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శనివారం 20, జూలై 2024

ప్రతి కుటుంబానికి వంద రోజుల ఉపాధి కల్పించాలి...జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

విశాలాంధ్ర-గోరంట్ల: అర్హత గల ప్రతి కుటుంబానికి నైపుణ్యం లేని పనిని కనీస వేతనంలో వంద రోజుల ఉపాధి కూలీలకు ఉపాధి పనులు కల్పించాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పేర్కొన్నారు. శుక్రవారం ఉపాధి హామీ పథకం జరిగే పనులను జిల్లా కలెక్టర్ మండల పరిధిలోని చిలమత్తూరు మండలం, లేపాక్షి మండలాలలో జరిగే ఉపాధి పనులను పరిశీలించారు. ఉపాధి కూలీలతో జిల్లా కలెక్టర్ ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో పిడి విజయేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు, గోరంట్ల మండలం శింగిరెడ్డిపల్లి ఉపాధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు, ఉపాధి కూలీలతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పేదరికం యొక్క భౌగోళికతను మార్చగల సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు, ఉపాధి పనులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని తెలిపారు, సుస్థిర ఆస్తుల ఏర్పాటు,కి గ్రామీణ ప్రాంతాల్లో మన్నికైన ఆస్తులను సృష్టించడానికి ఈ చట్టం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ఉన్నదని తెలిపారు. దినసర కూలీలు పనులకు పట్టణాలకు వలసలు పోకుండా గ్రామీణ ప్రాంతాలలోని జరిగే ఉపాధి పనులు మీకు ఎంతగానో ఉపయోగపడతాయని కూలీలకు సూచించారు. అనంతరం చిలమత్తూరు మండలంలోని, నల్ల బొమ్మలపల్లి పంచాయతీలోని టేక్ లోడ్ సమీపంలో వడకలపల్లి నుండి మూడు కిలోమీటర్ల వరకు మారెమ్మ గుడి వరకు రోడ్డుకిరువైపులా ఉపాధి కూలీలు గుంతల త్రవ్వి కార్యక్రమంలో కూలీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారితో మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన పేదలందరికీ జాబ్ కార్డులు మంజూరు చేసి పని కల్పించడం జరుగుతూ ఉందని కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని పేదల కోసం సమర్థ వంతంగా నిర్వహిస్తోందని ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు మెరుగైన జీవనోపాధి కల్పించే విధంగా సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. పనిచేసే ప్రాంతంలో కూలీలకు ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం అన్ని వసతులు ఉండేటట్లు చూడాలన్నారు. అధికారులు ఉపాధి హామీ పథకం పనుల నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మరలా మూడు నెలల తర్వాత క్షేత్రస్థాయిలో నా పర్యటన ఇక్కడ ఉంటుందని ఆహ్లాద కరమైన వాతావరణంలో చెట్లు ఉండాలని సిబ్బందికి సూచించారు.

వారంలోపు మీ వ్యక్తిగత ఖాతాల్లోకి నగదు జమ...జిల్లా కలెక్టర్

లేపాక్షి ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల వెనుక వైపున ఉన్న రాంప్రసాద్ మూడు ఎకరాలలో మామిడి పంట పెంపకం ఉపాధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఉపాధి కూలీలతో ముచ్చటించారు. ఉపాధిహామీ కూలీలు వేతనాలు అందక ఇబ్బంది పడుతున్నాం రెండు నెలల కూలి డబ్బుల కోసం తపాలా కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నామని కూలీలు జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వారంలోపు మీకు రావలసిన వేతన బకాయిలు చెల్లించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని వివరించారు. త్వరలో మీ వ్యక్తిగత ఖాతాలోకి జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఏపీడి శివానంద నాయక్, ఎంపీడీవో, ఈసీ మధుసూదన్ టెక్నికల్ అసిస్టెంట్స్, గంగేటిపల్లి సర్పంచ్ బైపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా పని చేద్దాం..ప్రజలకు జవాబుదారీగా పనిచేద్దాం-ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పుట్టపర్తి: పేద కుటుంబాలకు ఉపాధి హామీ పనులే జీవనాధారమని ఎమ్మెల్యే పల్లె సింధూర పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డ్వామా పీడీ విజయేంద్ర ప్రసాద్ అధ్యక్షతన నియోజకవర్గంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులపై ఆశాఖ క్షేత్ర స్థాయి అధికారులతో మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డితో కలిసి ఆమె సమీక్షనిర్వహించారు. నియోజకవర్గంలోని ఆయా మండలాల వారిగా ఏఏ పనులు జరుగుతున్నాయి? వాటి పనితీరు పురోగతిపై ఎమ్మెల్యే ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింధూర మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం పేద కూలీలకు ఒక వరమన్నారు. ఈపథకంలో అవినీతికి చోటు లేకుండాపారదర్శకంగా పనులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా శాశ్విత అభివృద్ధి పనులు కల్పించేలా అధికారులు ఆయా పంచాయతీ వారీగా ప్రణాళికలు తయారు చేసుకొని ఎక్కువ మంది కూలీలకు పని కల్పిస్తే ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. వర్షాకాలం ఎక్కువగా నీటి నిల్వ ఉండే విధంగా నీటి కుంటలు, చెక్ డ్యాంలు, పొలాల చుట్టూ గట్లు, చిన్న నీటి కాలువల నిర్మాణం, కందకాలు, చెట్ల పెంపకం వంటి పనులు ఎక్కువగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ఉపాధి హామీలో కుటుంబానికి డ్రైలాండ్ హార్టికల్చర్ సాగు చేసుకోవడానికి పరిమితిని సీఎం చంద్రబాబు నాయుడు, దృష్టికి తీసుకెళ్లి దీన్ని ఒప్పించి ఉమ్మడి జిల్లాల రైతాంగానికి ఉపయోగపడే విధంగా తనవంతు చూస్తానని ఆమె అధికారులకు వెల్లడించారు.

దోమలు పెరుగుదలను నివారించాలి...డీఎంహెచ్‌వో

విశాలాంధ్ర-అనంతపురం: అనంతపురం పట్టణంలోని 9 వ సచివాలయం పరిధిలోగల నీరుగంటి వీధి లో జరుగుతున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమమును అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్యశాఖధికారి డా.ఈ.బి.దేవి తనిఖీ చేశారు. ఇంటింటా తిరిగి దోమలు వృద్ధి చెందకుండా నీరు నిలువ వుంచుకునే అన్ని రకాల కంటైనర్లను పరిశీలించారు. లార్వా ఉన్న కంటైనర్స్‌ను శుభ్రం చేయించారా లేదా అని పరిశీలించారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంను పక్కగ నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు ఇంటి పరిసరాలు శుభ్రంగా వుంచుకోవాలని సూచించారు. ఈకార్యక్రమం సమర్థవంతంగా వంద శాతం ప్రతివారం చేయాలని ఇంటిలోపల ఇంటిపరిసరాల లోలార్వా కనిపించకుండా చూడాలని ఏఎన్ఎం మరియు ఆశను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా మలేరియా. డెంగ్యూ నివారణ కోసం మలేరియా సిబ్బంది పనిచేసేలా చూడాలని మలేరియా అధికారి ఓబులును ఆదేశించారు.పట్టణం పరిధిలో గల అన్ని సచివాలయంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం ను పర్యవేక్షించాలని మునిసిపల్ ఆరోగ్య అధికారి డా. విష్ణుమూర్తికి,సబ్ యూనిట్ ఆఫీసర్ మరియు సూపర్ వైజర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ మద్దయ్య, సూపెర్వైసోర్స్ నూర్‌బాషా, శ్రీధర్, ఆరోగ్య కార్యదర్శి లక్ష్మీదేవి,మలేరియా అసిస్టెంట్ శంకరయ్య , ఆశ లు పాల్గొన్నారు.

ఇంచార్జ్ పీడీని ఘనంగా సన్మానించిన అంగన్వాడీలు

విశాలాంధ్ర-రొళ్ల: మడకశిర ఐసిడిఎస్ ప్రాజెక్ట్ లో సిడిపిఓగాపనిచేస్తున్న నాగమల్లేశ్వరి ఇటీవల పదోన్నతిపై సత్యసాయి జిల్లా ఇంచార్జ్ పీడిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పరిధిలోని రొళ్ల మండలంలోని ఐసిడిఎస్ ఇంచార్జు సన్నమ్మ, లీలావతి అంగన్వాడి కార్యకర్తలు శుక్రవారం ఆమెకు పూలమాలవేసి శాలువతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి తినిపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎవరికి ఇబ్బంది కలిగించకుండా కార్యకర్తలకు ఎంతగానో మంచి అధికారిగా గుర్తింపు పొందనన్నారు. జిల్లాలో సీనియర్ అధికారిగా పనిచేస్తున్న నన్ను జిల్లా ఇంచార్జ్ పిడిగా ప్రభుత్వం నియమించిందన్నారు. నాకు భవిష్యత్తులో భగవంతుడు మరిన్ని పదోన్నతులు తమకు కలిగి ఉన్నత పదవులు కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఇందిరమ్మ,లక్ష్మీదేవి,రాజేశ్వరి మంజుల, రంగమ్మ, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

జేఎన్టీయూ సంస్కరణ దిశగా అడుగులు

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసకాండ వెలుగులోకి తీసుకువచ్చి..విశ్వ విద్యాలయాన్ని సంస్కరణ దిశగా అడు గులు వేస్తామని ఇన్చార్జి వీసీ హెచ్.ఆచార్య సుదర్శన్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం విశాలాంధ్ర ప్రత్యేక ఇంటర్వ్యూ నిర్వహించగా. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. విశ్వవిద్యా లయానికి రెండు కళ్ళు.. ఒకటి బోధన, మరొకటి పరిశోధన రెండిటిని ఏకకాలంలో విద్యార్థుల ఉజ్వల భవితకు పునాది వేసేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు.విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలను అనుసరించి విశ్వవిద్యాలయ పోస్టుల భర్తీకి విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న బోధన పోస్టులభర్తీకి రూపకల్పన చేపట్టి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి నిర్మాణాత్మకమైన నిర్ణయాలను వేగవంతంగా తీసుకుంటామన్నారు. పరిపాలనలో కొత్తఒరవడిని సృష్టించి.. ఉద్యోగులందరూ ఐక్యతతో విశ్వవిద్యాలయం ప్రగతి వికాసానికి అడుగులు వేస్తామన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సిమెన్స్ శిక్షణ తో 16,000 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పన అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి దక్కుతుందన్నారు. త్వరలోనే పునరుద్ధరణ చేసి అందుబాటులోకి తీసుకురాను న్నామన్నారు. ఎంబీఏకి భవన నిర్మాణం చేపట్టి సుదీర్ఘకాలంగా ఉన్న సమస్యను పరిష్కరిస్తామన్నారు. బీటెక్ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ, మిషన్ లెర్నింగ్ మొదలగు కోర్సులను ప్రవేశపెడతామన్నారు. విశ్వవిద్యాలయంలో నిరంతరం పాఠ్యాంశాల బోధన, పరిశోధన, సాంకేతిక అధ్యయనం, పారిశ్రామిక ఆవిష్కరణలు, ఉపాధికల్పన, క్రీడలు,సామాజిక సేవస్ఫూర్తిను విద్యార్థులకు అందిస్తామన్నారు.

ఎస్విఐటి కళాశాల ఐసిటి ఒప్పందం

విశాలాంధ్ర-రాప్తాడు: హంపాపురం సమీపంలోని ఎస్ఐటి ఇంజనీరింగ్ కళాశాలకు ఐసిటి (ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ) సంస్థతో ఒప్పందం కుదిరింది. ఐసిటి అకాడమీతో ఒప్పందం ద్వారా అధ్యాపకులకు, విద్యార్థులకు మంచి (ఎంఎన్‌సీలు) బహుళజాతి సంస్థలు) నుంచి ఉత్తమ శిక్షణ పొందడానికి అనుకూలంగా ఉంటుందని ఎండీ రమాకాంత్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఐసిటి ద్వారా ఎఫ్‌డీపీ, స్టూడెంట్ డెవలప్ ప్రోగ్రామ్స్, స్టూడెంట్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్స్, జనరల్, సిఎస్ఆర్ ప్రాజెక్ట్స్, లో శిక్షణ ఉంటుందన్నారు. ఐసిటి అకాడమీ రీజినల్ మేనేజర్ కే ప్రవీణ్ కుమార్, ఎస్వీఐటి ఎండి రమాకాంత్ రెడ్డి మధ్య ఎంవోయూ చేసుకున్నారు. ఐసిటి అకాడమీ ద్వారా సర్టిఫికెట్ కూడా ఎస్విఐటి కాలేజీ యాజమాన్యం తీసుకున్నారు.

ఆధార్ ప్రత్యేక శిబిరం పకడ్బందీగా చేపట్టాలి..ఎంపీడీవో

విశాలాంధ్ర-ఉరవకొండ: ఆధార్ ప్రత్యేకశిబిర కార్యక్రమాన్ని పక్కడ్బందీగా చేపట్టాలని ఎంపీడీవో సుబ్బరాజు పేర్కొన్నారు. శుక్రవారం ఉరవకొండ ఎంపిడివో కార్యాలయం నందు ఈనెల 23 నుండి 27 వ తేదీ వరకు 5 రోజులు నిర్వహించు ఆధార్ స్పెషల్ క్యాంప ప్ పై సచివాలయ సిబ్బందికి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బయోమెట్రిక్ అటెండెన్స్,ఈ - సర్వీసెస్ మొత్తాలను ప్రభుత్వం నకు చెల్లించుట తదితర అంశాలపై సూచనలు సలహాలు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్స్ ఎర్రిస్వామి,మస్తాన్, శమీర్, ప్రసన్న, నూర్‌బాష, నాగవేణి, అహమ్మద్, హనుమంత రెడ్డి, సునీత, పరమేశ్, తేజేశ్, మహబూబ్ బాష, రోజా ,అనితమ్మ,విజయ్,అమరేష్, సాగర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాభివృద్ధి అధికారులు సమన్వయంతో పని చేయండి-కలెక్టర్ టిఎస్ చేతన్

విశాలాంధ్ర-పుట్టపర్తి : జిల్లాలో అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ఉంచేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ టీ.ఎస్.చేతన్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పలు శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఐఐసి ,పరిశ్రమల శాఖ, చేనేత జౌళి, పర్యాటక శాఖల అధికారులతో ప్రస్తుతం జిల్లాలో ఆయా శాఖల ద్వారా జరుగుతున్న ప్రగతి మరియు అభివృద్ధి పనులపై ఆరా తీశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల స్థాపనలో భాగంగా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి నిబంధనల మేరకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరిశ్రమల స్థాపన ద్వారానే జిల్లా సాధిస్తుందన్నారు. తద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లభిస్తాయి అని కలెక్టర్ అన్నారు. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తెస్తే వాటి పరిష్కారం కోసం చర్యలు చేపడతామన్నారు. పి ఎం ఈ జి పి పథకం వివరాలు, ఏపీఐఐసీ కి సంబంధించి భూమి సేకరణ, భూ సమస్యలు ఖాళీ ప్లాట్ల వివరాలు తదితర అంశాలపై చర్చించారు. పర్యాటక శాఖకు సంబంధించి ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ఉన్న పర్యాటక ప్రదేశాలను అన్ని విధాల తీర్చిదిద్దాలని ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం 22 పర్యాటక శాఖకు సంబంధించిన ఆస్తులు 14 ప్రాంతాలలో ఉన్నాయని, ఇందులో 11 ప్రాంతాలలో పలు అభివృద్ధి జరుగుతున్నదని వందమంది కి దాకా ఉపాధి అవకాశాలు లభిస్తున్నట్లు గుర్తించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అంతేగాక పర్యాటక అభివృద్ధి పనులు, ఆదాయ మార్గాలు తదితర అంశాలలో దృష్టిని సారించి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి పెండింగ్ పనులను పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. చేనేత శాఖకు సంబంధించి ముద్ర రుణాలు, క్లస్టర్ పథకం, చేనేత పెన్షన్లు, సమర్థ శిక్షణ , జాకార్డ్ వీవింగ్ శిక్షణ, రాయితీలు, ఉత్పత్తులు, మార్కెటింగ్, ఆప్కో ప్రోత్సాహకాలు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఏపీఐఐసి జోనల్ మేనేజర్ సోనీ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి చాంద్ భాషా, చేనేత జోలి శాఖ అధికారి రమేష్ జిల్లా పర్యాటకశాఖ అధికారి జయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తప్పు చేస్తే..ఏ పార్టీ వారైనా చర్యలు తీసుకోండి-పోలీసు అధికారులతో ఎమ్మెల్యే

విశాలాంధ్ర-అనంతపురం: శాంతి భద్రతల పరిరక్షణకు మా సహకారం ఎప్పుడూ ఉంటుందని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్,ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మురళీకృష్ణతో పాటు అనంతపురం రేంజ్ డీఐజీ షిమోషిని వారు కలిశారు. ఎమ్మెల్యే, ఎంపీతో పాటు జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీధర్ చౌదరి, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచిహరి, జనసేన నాయకుడు అంకె ఈశ్వరయ్యలు ఇద్దరు అధికారులు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ముందుగా వారికి ఎమ్మెల్యే, ఎంపీ పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అనంతపురం అర్బన్ తో పాటు జిల్లాలోని పలు అంశాల గురించి చర్చించారు. జిల్లా కేంద్రంలో ఎప్పుడూ ప్రశాంత వాతావరణం ఉండాలని.. ఇందుకు మా సహకారం ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. తప్పు ఎవరు చేసినా.. పార్టీలకతీతంగా చర్యలు తీసుకోవచ్చన్నారు. దీంతో పాటు నగరంలో ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ తో పాటు ఇతర వాటి గురించి కొన్ని అంశాలను ఎమ్మెల్యే దగ్గుపాటి డీఐజీ, ఎస్పీల దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ నియోజవర్గ పరిశీలకుడు లక్ష్మీనారాయణ, వడ్డెర సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు వడ్డే వెంకట్, టిఎన్టీయూసి జిల్లా అధ్యక్షుడు పోతుల లక్ష్మీనరసింహులు తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ పార్క్‌కు పూర్వ వైభవం తీసుకొస్తా....అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

విశాలాంధ్ర-అనంతపురం: అనంతపురం నగర శివారులో ఉన్న నేషనల్ పార్క్ ను వైసిపి నాయకులు అధ్వానంగా మార్చేశారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం నేషనల్ పార్క్ ను సంబంధిత అధికారులతో కలిసి ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. పార్కులో ఉన్న ప్రతి ఒక్కటి ఆయన చూసి ఎందుకు ఇలాంటి పరిస్థితి వచ్చిందని ఆరా తీశారు. కనీసం టాయిలెట్లు నీటి సౌకర్యం కూడా లేకపోవడంపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అధ్వానంగా మారిన నేషనల్ పార్క్ స్థలాలను చూసి ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఒక్కసారి కూడా ఎమ్మెల్యే ఇక్కడికి వచ్చి విజిట్ చేసిన పాపాన పోలేదన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసినవన్నీ నాశనం చేశారని విమర్శించారు. కచ్చితంగా నేషనల్ పార్కుకు పూర్వ వైభవం తీసుకొస్తామని సీఎం చంద్రబాబును కలిసి నిధులు తీసుకొస్తామని ఆయన అన్నారు. నేషనల్ పార్క్ ను కేవలం నగరవాసులు మాత్రమే కాకుండా జిల్లా ప్రజలంతా సందర్శించే విధంగా ఇక్కడ మార్పులు తీసుకొస్తామని దగ్గుపాటి అన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచి హరి, మాజీ జెడ్పీ చైర్మన్ చమన్ సాబ్ తనయుడు డాక్టర్ ఉమర్, క్లస్టర్ ఇంచార్జ్ డిష్ నాగరాజు, టీడీపీ నాయకుడు రాయల్ మధు, డాక్టర్ హరి ప్రసాద్, లింగమయ్య స్వామి, బీసీ సెల్ నాయకుడు జోగి రాజేంద్ర, కాటమయ్య, సాదిక్, రహీమ్, దాదాపీర్, ధనమూర్తి, శోభ,శశికళ, కృష్ణమూర్తి, వెంకటేష్, ఆనంద్, అశోక్, ప్రభాకర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ లో విరివిగా గుంతల తవ్వి మొక్కలు నాటండి-జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: మండలంలోని టేకులోడు పంచాయితీ నల్ల బొమ్మలపల్లి గ్రామ సమీపంలో వడకలపల్లి మారెమ్మ దేవాలయం నుండి 3 కిలోమీటర్ల వరకు రోడ్డు కిరువైపులా ఉపాధి కూలీలు గుంతల తవ్వి మొక్కలు నాటేందుకు పనిచేయాలని కలెక్టర్ చేతను సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారితో మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన పేదలందరికీ జాబ్ కార్డులు మంజూరు చేసి పని కల్పించడం జరుగుతూ ఉందని కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని పేదల కోసం సమర్థవంతంగా నిర్వహిస్తోందని ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు మెరుగైన జీవనోపాధి కల్పించే విధంగా సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. పనిచేసే ప్రాంతంలో కూలీలకు ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం అన్ని వసతులు ఉండేటట్లు చూడాలన్నారు. అధికారులు ఉపాధి హామీ పథకం పనుల నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మరలా మూడు నెలల తర్వాత క్షేత్రస్థాయిలో నా పర్యటన ఇక్కడ ఉంటుందని ఆహ్లాద కరమైన వాతావరణంలో చెట్లు ఉండాలని సిబ్బందికి సూచించారు. వారం రోజులు లోపు మీ వ్యక్తిగత ఖాతాల్లోకి నగదు జమ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి పథకం సంచాలకులు విజయప్రసాద్, ఏపీ డి శివానంద నాయక్, ఎంపీడీవో రామ్ కుమార్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ మండలంలో కౌలు రైతులకు ప్రభుత్వం భూ యాజమాన్య సంతకాలు లేకుండానే సిసిఆర్ కార్డులను తక్షణమే మంజు చేయాలని కోరుతూ శుక్రవారం ఉరవకొండ మండలం మోపిడి, నెరమెట్ల రాయంపల్లి గ్రామ సచివాలయాల్లో రైతు సంఘం నాయకులు అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకులు మధుసూదన్ నాయుడు, రంగారెడ్డి, జ్ఞానమూర్తి మాట్లాడుతూ కౌలు రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని అన్నారు. అంతే కాకుండా రైతులకు పెట్టుబడి సాయం కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 20,వేలు రూపాయల నగదును తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలన్నారు. రైతులకు 100 శాతం సబ్సిడీతో విత్తనాలు, ఎరువులు ఇవ్వాలని ఉపాధి కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించాలని రోజుకు 600 రూపాయలు కూలి అందే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. రైతులకు రావలసిన పంటల బీమా పంట నష్ట పరిహారం కూడా తక్షణమే విడుదల చేయాలని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మురళి, వీరాంజనేయులు, ఎర్రి స్వామి, తిమ్మారెడ్డి, నారాయణరెడ్డి, ఇంద్రావతి ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి
జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి

విశాలాంధ్ర-అనంతపురం: విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడి తమ బంగారు భవిష్యత్తు కోల్పోరాదని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జి.శివప్రసాద్‌యాదవ్ పిలుపునిచ్చారు.శుక్రవారం అనంత ప్రభుత్వ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ కే శ్రీనివాసరావు మాట్లాడుతూ ర్యాగింగ్ నిరోధక చట్టంలోనిఅంశాలను స్థూలంగా వివరించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భక్తవత్సలం అధ్యక్షత వహించారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ వాహనాలు నడిపే ముందుగా లైసెన్సులు పొందాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించాలని అన్నారు. యువకులు రోడ్డుపై విన్యాసాలు చేస్తూ వాహనాలు నడపటం ప్రమాదానికి దారి తీస్తుందని హెచ్చరించారు. మధ్యవర్తిత్వ కేంద్ర సభ్యుడు న్యాయవాది ఎన్ హరికృష్ణ, చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ ఇటికె నల్లప్ప,కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సోమశేఖర్ .ప్రసంగించారు.

రేపే గురుపౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పుట్టపర్తి రోడ్ సాయి నగర్ లో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో ఈనెల 21వ తేదీన గురు పౌర్ణమి మహోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు శ్రీ షిరిడి సాయిబాబా సేవాసమితి కమిటీ వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 21వ 22వ రెండు రోజులు పాటు ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్, ప్రత్యేక ఆహ్వానితులుగా పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ఈనెల 21వ తేదీ ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు కాకడ హారతి, అభిషేకము, ఏకాహము, శ్రీ సాయి అఖండ నామ సంకీర్తన, సత్యనారాయణ స్వామి వ్రతము, స్వామివారి పాద దర్శనము అన్న సంతర్పణ కార్యక్రమాలు, అదేవిధంగా 22వ తేదీ సోమవారం ఏకాహము, అభిషేకము, లక్ష కుసుమార్చన తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. కావున పట్టణ గ్రామీణ ప్రాంత ప్రజలు భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ గురు పౌర్ణమి వేడుకలను విజయవంతం చేయాలని వారు కోరారు.

సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరం: బిజెపి సభ్యత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు జింక చంద్రశేఖర్, సాకే ఓబులేసు, బిజెపి నాయకులు గిర్రాజురవి పేర్కొన్నారు. ఈసందర్భంగా పట్టణంలోని ఎనిమిదవ వార్డులోసమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ త్వరలో జరగబోయే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని, పార్టీ బలోపేతం చేయాలని వారు తెలిపారు. అదేవిధంగా వార్డులలో పర్యటించి, సమస్యలను గుర్తించి, సమస్యల పరిష్కారానికై మంత్రి సత్య కుమార్ దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కరించారు కృషి చేయాలని తెలిపారు. తద్వారా ప్రజల వద్ద మంచి గుర్తింపు లభించే అవకాశం ఉందని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో కొండమీద రాయుడు, బండారు సత్యనారాయణ, నాగభూషణ, జింక ప్రవీణ్, తులసీదాస్, మల్లికార్జున, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పట్టణ సుందరీ కరణకు శ్రీకారం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండలో ఇటీవల రోడ్డు విస్తరణ చేపట్టి రోడ్డుకు విభాగిని ఏర్పాటు చేశారు. ఆ విభాగిని నందు సెంటర్ లైటింగ్, పూల మొక్కలు నాటడంతో పట్టణం సుందరంగా తయారవుతుందని మంత్రి సవిత ఆదేశాల మేరకు పట్టణ సుందరీకరణకు అవసరమైన ఏర్పాటు చేస్తున్నామని పట్టణ కన్వీనర్ శ్రీరామ్ యాదవ్ బుధవారం జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. త్వరలో పట్టణ సుందరీకరణ పూర్తి చేయడానికి కృషి చేస్తామని ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు.

నారాయణ సేవలో అన్నదానం

విశాలాంధ్ర-పెనుకొండ: వివిధ గ్రామాల నుండి వైద్య పరీక్షల కొరకు పెనుకొండ ప్రభుత్వ హాస్పిటల్ కు వచ్చినటువంటి గర్భిణీ స్త్రీలకు వారి సహాయకులకు, అనారోగ్యంతో వచ్చిన వారికి మరియు ఆరోగ్య కార్యకర్తలకు నారాయణసేవలో భాగంగా 120 మందికి అన్నదానం, వాటర్ పాకెట్లను అందజేశారు. ఈకార్యక్రమానికి హాస్పిటల్లో పనిచేయుచున్న రామాంజనమ్మ, భర్త చంద్రమౌళి దంపతులు,వీరి చిరంజీవులు, యశ్వంత్, శిరీష పేరు మీదుగా సహకరించరానీ, మా సేవా సమితి సభ్యులకు సేవ చేసుకునే భాగ్యం కలిగించినారు. వీరితో పాటుసేవలో డాక్టర్ జీవిత పాల్గొని సేవలు అందించి నారు.నారా యణ సేవలో అన్నదాన కార్యక్రమానికి సహాయం చేసిన వారికి శ్రీ సత్య సాయి బాబా ఆశీస్సులు ఉంటాయని సత్యసాయి తాలూకా సేవా సమితి అధ్యక్షులు శంకర్ తెలిపారు.

వైసీపీకి సీనియర్ నాయకుడు రాజీనామా

విశాలాంధ్ర-కూడేరు: వైసీపీ విద్యార్థి విభాగం నాయకుడు వై.తిరుపతయ్య పార్టీకి రాజీనామా చేశాడు. పార్టీ ఆవిర్భావం నుండి 2019లో పార్టీ అధికారంలోకి వచ్చేంత వరకు పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డానని ఈరోజు కొన్ని వ్యక్తిగత కారణాల వలన వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన విలేఖరుల సమావేశంలో తెలిపారు.

డెంగ్యూ వ్యాధి పై అవగాహన

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని పోలీస్ స్టేషన్ సర్కిల్లో శుక్రవారం డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ ఐదో వార్డ్ ఇంచార్జ్ ఆదిశేషయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు డెంగ్యూ వ్యాధి పై అవగాహన కలిగి ఉండాలన్నారు. డెంగ్యూ వ్యాధి నిర్మూలించాలంటే రాత్రి సమయాలలో దోమతెరలు కట్టుకొని నిద్రించాలన్నారు. తమ ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండకుండా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం ఇంట్లో ఉన్న నీటి ట్యాంకులను శుభ్రం ఉంచుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో సచివాలయ అడ్మిన్ నారాయణస్వామి అంగన్వాడి టీచర్ మధు సచివాలయ సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

అనాధాశ్రమంలో విద్యార్థులకు అన్నదానం

విశాలాంధ్ర-తాడిపత్రి: మండలంలోని ఆవుల తిప్పాయపల్లి గ్రామం వద్ద ఉన్న అనాధాశ్రమంలో శుక్రవారం మాజీ వైస్ చైర్మన్ జీ.సి.ఆద్దేన్న ఐదో వర్ధంతి సందర్భంగా భార్య, కుమారుడు జి.సి.అశోక్ కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి అనాధాశ్రమంలో విద్యార్థులకు అన్నదానం ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా జి.సి.అశోక్ కుమార్ మాట్లాడుతూ తన తండ్రి అయిన మాజీ వైస్ చైర్మన్ జి.సి.ఆద్దేన్న క్రమశిక్షణే తన ఊపిరిగా, కష్టమే ఇష్టంగా, నిరాడంబరత, ఆలంబనగా, చెరగని చిరునవ్వుతో, అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, అందరి హృదయాలలో మంచి పేరు సంపాదించుకున్న తన తండ్రి భౌతికంగా లేరు కానీ ఆయన జ్ఞాపకాలను మెదులుతూనే ఉంటాయని, ఆయన అడుగుజాడలలో నడుస్తామని చెప్పారు. అనంతరం అన్నదానాన్ని ఏర్పాటు చేసి, విద్యార్థులకు భోజనం వడ్డించి, విద్యార్థులతో కలసి సహబంతి భోజనం చేశారు.